క్లుప్తంగా

గద్దర్ మరణం తీరని లోటు


గద్దర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

కొందుర్గు: ప్రజా గాయకుడు గద్దర్‌కు జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డిఘనాపూర్‌లో గురువారం సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సర్పంచ్ శివ మాట్లాడుతూ.. గద్దర్ మరణం తెలంగాణకు తీరని లోటన్నారు. ఉద్యమంలో గద్దర్ ఆటాపాటలు ఉద్యమకారులకు మరింత ఊతం ఇచ్చిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింలు, కృష్ణయ్య, రాములు, రామచంద్రయ్య, సాయిలు, సందీప్, బాలయ్య పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలని ధర్నా


చౌదరిగూడ ధర్నాలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్ రెడ్డి

కొందుర్గు: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం బీజేపీ నాయకులు కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రాల్లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నాడన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానన్న కేసీఆర్ ఉన్న భూములను గుంజుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర పథకాలను పేదలకు అందకుండా కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు విష్ణువర్ధన్‌రెడ్డి, బాబయ్య, భూపాలచారి, కురుమయ్య, శ్రీనివాసు, శ్రీశైలం, సత్యనారాయణ, శివారెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

పశువులకు టీకాలతోనే ఆరోగ్యం

రేగడిదోస్వాడ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి


పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి

షాబాద్: పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని రేగడిదోస్వాడ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తిమ్మారెడ్డిగూడలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకాలంలో పశువులకు రైతులు టీకాలు వేసుకోవాలని సూచించారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకుంటే మంచి లాభాలు వస్తాయన్నారు. పాడి పశువుల ఆరోగ్యంపై డాక్టర్ల సలహాలు తీసుకుని పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామాల్లో రైతులు అందుబాటులో ఉండి తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఉన్నారు.

రేపు 5కే రన్



ఇబ్రహీంపట్నం: 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో ఓటును వినియోగించుకోవాలని శనివారం ఉదయం 6 గంటలకు 5కే రన్‌ను నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో అనంతరెడ్డి తెలిపారు. గురునానాక్ కళాశాల నుంచి స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వరకు ఈ రన్ ఉంటుందన్నారు. 'నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను' అనే నినాదంతో నిర్వహించే రన్‌లో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యులు కావాలని కోరారు.

వైభవంగా సీత్లా పండుగ


సీత్లా పండుగలో మర్రి నిత్య

మంచాల: మండలంలోని ఆంగోత్‌తండాలో గురువారం సీత్లా పండుగను వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జెడ్పీటీసీ మర్రి నిత్యనిరంజన్‌రెడ్డిని గిరిజనులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులు ఎంతో ఇష్టంతో జరుపుకొనే పండుగ సీత్లా అన్నారు. గిరిజనులను ఆ దేవతామూర్తులు చల్లగా చూడాలని వేడుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ రఘునాయక్, ఉప సర్పంచ్ రాజునాయక్, కాంగ్రెస్ అధ్యక్షుడు హరిలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి హరినాయక్, చందర్, ప్రవీణ్, మోహన్, సిద్దు, కన్నా తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ


గర్భిణులకు సూచనలిస్తున్న డాక్టర్ జయలక్ష్మి

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్‌రూరల్: గర్భిణులు సంపూర్ణ పోషక ఆహారాన్ని తీసుకుంటే రక్తహీనతను నివారించవచ్చని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి సూచించారు. గురువారం బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాఘవేందర్ ఆధ్వర్యంలో ప్రగతి వెల్ఫేర్ ఎన్జీఓ డాక్టర్ విజయ సహకారంతో గర్భవతులలో రక్తహీనతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ జయలక్ష్మి హాజరై మాట్లాడారు. గర్భిణులు సమయానికి భోజనం చేయాలని, ఆకుకూరలు, పండ్లు, పాలువంటి పోషక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భవతులు మూడు నెలలలోపు గ్రామాల్లోని ఏఎన్‌ఎంల దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకొని టీటీ ఇంజెక్షన్ తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, మొదటి, రెండవ పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, మూడు, నాలుగు పరీక్షలు షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకోవాలని సూచించారు. మొదటి రక్త పరీక్ష చేయించుకొని ఐరన్ ఫోలిక్ మాత్రలు క్రమం తప్పకుండా వాడాలని తెలిపారు. ఏ సీజన్‌లో దొరికే పండ్లను ఆ సీజన్‌లో తీసుకోవడంతో పాటు బెల్లం పట్టీలను తినాలని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న న్యూట్రీషియన్ కిట్టును తీసుకొని తల్లీబిడ్డల ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు.

కండ్లకలకపై కలవర పడొద్దు

ప్రతి ఒక్కరికీ కండ్ల కలక వ్యాధి వ్యాపించే అవకాశం ఉందని, భయపడొద్దని జయలక్ష్మి తెలిపారు. కండ్లకలక వచ్చినవారు కుటుంబ సభ్యులకు దూరంగా ప్రత్యేక గదిలో ఉండాలన్నారు. వ్యాధి సోకిన వారు వాడిన టవల్స్, బెడ్ షీట్స్, చేతి రుమాలు ఇతరులు వస్తువులు వాడకూడదని సూచించారు. ఈ సమావేశంలో వైద్యులు జయప్రకాష్, శ్వేత, బిందు, హెల్త్‌ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, హెల్త్ సూపర్‌వైజర్ పుష్పలత, ఫార్మాసిస్టు విక్టర్, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటముని, హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత


సమావేశంలో మాట్లాడుతున్న అవినాశ్‌రెడ్డి

జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పోలారంలో మైసమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.1లక్ష రూపాయల విరాళం అవినాశ్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొంతకాలంగా అసంపూర్తిగా ఉన్న మైసమ్మ దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మల్లారెడ్డిగూడ నుంచి పోలారం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులను త్వరలోనే మంజూరయ్యేలా చూస్తానని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగమ్మ, ఎంపీటీసీ జముకమ్మ, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దివాకర్, యాదయ్య, రవి, యాదగిరి, రాజు, శ్రీకాంత్ తదితరులున్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి


జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

మొయినాబాద్: ఇంజనీరింగ్ విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పల్లె సృజన సంస్థ అధ్యక్షుడు బ్రిగేడియర్ గణేశం అన్నారు. మండలంలోని చిలుకూరు రెవెన్యూలో ఉన్న కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఓరియంటేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గణేశం జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆధునిక సమాజంలో ఇంజనీరింగ్ పాత్ర ఎంతో కీలకమన్నారు. అందుకు అవసరమైన అన్ని మెలకువలు నేర్చుకుని నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రోహిత్ కందకట్ల, ప్రిన్సిపాల్ విజయలత, డీన్ మధుసూదన్‌నాయర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనదారులు.. నిబంధనలు తప్పనిసరి

ఎస్‌ఐ వరప్రసాద్



కేశంపేట: వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని ఎస్‌ఐ బీఎస్‌ఎస్ వరప్రసాద్ పేర్కొన్నారు. బైకులను నడిపే వ్యక్తులు వాహనాలకు సంబంధించిన కాగితాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్‌లను కలిగి ఉండాలని ఆయన చెప్పారు. బైకులకు నంబర్ ప్లేట్లు కనిపించేలా ఉండాలని తెలిపారు. హెల్మెట్‌ను కచ్చితంగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపొద్దని సూచించారు. నిబంధనలను అతిక్రమించిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

నిబంధనలు పాటించాలి

షాద్‌నగర్: వాహనదారులు విధిగా నిబంధనలు పాటించాలని సీఐ ప్రతాప్‌లింగం అన్నారు. గురువారం పట్టణంలోని కేశంపేటరోడ్డు, దూసకల్ రోడ్డు, హాజిపల్లి రోడ్డు, లింగారెడ్డిగూడ చౌరస్తాల వద్ద షాద్‌నగర్ పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. నంబర్ ప్లేట్లు, హెల్మెట్లు, ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపిస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వాహనదారులు విధిగా రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపించొద్దని చెప్పారు. పరిమితికి మించి వాహనాలపై ప్రయాణం చేయొద్దని తెలిపారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. ప్రమాదాల నివారణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు


ఎస్‌ఐ రాజేందర్

ట్రాఫిక్ ఎస్‌ఐగా రాజేందర్

షాద్‌నగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐగా రాజేందర్ గురువారం బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన సీఐ శ్రీశైలంయాదవ్ రాచకొండ కమిషనరేట్‌కు బదిలీపై వెళ్లారు. అయితే, ఎస్‌ఐ రాజేందర్ సైబరాబాద్ కమిషనరేట్ నుంచి షాద్‌నగర్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

పాపన్నగౌడ్ జయంతిని విజయవంతం చేయండి

షాద్‌నగర్‌రూరల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద నేడు(శుక్రవారం) బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు యువజన సంఘం తాలుకా అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. రక్తదాన శిబిరంలో గౌడ యువజన సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. మధ్యాహ్నం రెండు గంటలకు గౌడ సోదరులు హైదరాబాద్ నుంచి 400 వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించి పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళి అర్పించనున్నారని తెలిపారు.

రోడ్డు సమస్యకు పరిష్కారం

- రూ. నాలుగున్నర కోట్ల నిధులు మంజూరు
- ఎంపీ రంజిత్‌రెడ్డి



చేవెళ్ల: ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆలూరు నుంచి న్యాలట ఎక్స్‌రోడ్డు వరకు ఉన్న రోడ్డుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి తెలిపారు. గురువారం రంజిత్‌రెడ్డి ఈ రోడ్డుకు ప్రభుత్వం నాలుగున్నర కోట్లు విడుదల చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఆలూరు నుంచి చేవెళ్ల మండల కేంద్రానికి వచ్చేందుకు అనుబంధంగా ఉన్న 5 కిలో మీటర్ల రోడ్డు న్యాలట ఎక్స్‌రోడ్డులో కలుస్తోందన్నారు. ఈ రోడ్డు కావాలని గ్రామస్తులు ఎన్నో ఏళ్ల నుంచి కోరుతున్నారని పలుమార్లు తన దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ విషయాన్ని తాను సీఎం కేసీఆర్, పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుల దృష్టికి తీసుకుపోయానని తెలిపారు. స్పందించిన ప్రభుత్వం నాలుగున్నరకోట్లు నిధులు మంజూరు చేసిందని చెప్పారు. నిధులు విడుదల చేసినందుకు సీఎం కేసీఆర్‌కు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ప్రత్యేక ధన్యావాదలు తెలిపారు.

నోట్ పుస్తకాల పంపిణీ

బీజేపీ నేత అనంత్‌రెడ్డి


నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న కృష్ణమోహన్, అనంత్‌రెడ్డి

చేవెళ్ల: విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని పామెనలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు గురువారం బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు టి.కృష్ణమోహన్ ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పుట్టిన రోజు వేడుకలను హంగు అర్భాటాలు లేకుండా వృథా ఖర్చులు చేయకుండా పేద విద్యార్థులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చి ఈ కార్యక్రమం నిర్వహించడం నిజంగా అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి సేవా గుణాలను అలవాటు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేశ్, బీజేపీ నాయకులు మల్లారెడ్డి, ప్రవీణ్, శేఖర్ రెడ్డి, అశోక్, బాల్‌రాజ్, రాంరెడ్డి, శ్రీకాంత్, నిరంజన్, రమేశ్, తదితరులు ఉన్నారు.

నేడు సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

ఇబ్రహీంపట్నం: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం నాయకులు ఇసి శేఖర్‌గౌడ్ తెలిపారు. బొంగులూరు గేట్ నుంచి బైక్ ర్యాలీతో ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఉన్న పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక వైష్ణవి గార్డెన్స్‌లో గౌడ కులస్తుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

బీజేపీ నాయకులు నర్సింహయాదవ్


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కేశంపేట: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ అన్నారు. డబుల్‌బెడ్రూం ఇండ్లు, రేషన్‌కార్డులు, బీసీబంధును అందించాలని కోరుతూ మండల తహసీల్దార్ అజీంఅలీకి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రజలు బీఆర్‌ఎస్‌ను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మిథున్‌రెడ్డి, శ్రీను, నరేందర్‌రెడ్డి, రఘురాంగౌడ్, నర్సింలు, యుగేందర్, వేణు, పారేష యాదవ్, తిరుపతి, శ్రీను పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండ


కద్దాల్: ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి


ఆమనగల్:బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న బాల్యమిత్రులు

కద్దాల్: కద్దాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేసిన మాసనోళ్ల మణెమ్మ అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘవేందర్ గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి సర్పంచ్ రూ.10 వేలు, ఎంపీటీసీ రూ.4 వేలు, రాఘవేందర్ రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, మల్లయ్య, భిక్షపతి, పాల్గొన్నారు.

ఆమనగల్లులో

ఆమనగల్లు : మునిసిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందాడు. పదోతరగతి బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రుల బృందం గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.36వేలు అందచేశారు. ఈ సందర్భంగా బాల్యమిత్రులను గ్రామస్తులు కొనియాడారు.


లావణ్యకు చెక్కు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

చిన్నారుల చదువుకు 'ఉప్పల' చేయూత

తలకొండపల్లి: తండ్రి కోల్పోయిన ఆడపిల్లల చదువులకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ చేయూత నందించాడు. కల్వకుర్తి మండలం లింగస్వామిపల్లెకు చెందిన ఆవుల సలేశ్వరం కుమార్తెలు లావణ్య పాలిటెక్నిక్, రాధా ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నది. సలేశ్వరం ఇటీవలే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ వారి ఆర్థిక పరిస్థితిని గమనించి పిల్లలను చదువుకోవడానికి గురువారం ట్రస్టు సభ్యులచే రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని హైదరాబాద్‌లో అందజేశారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి


మల్లయ్య మృతదేహం

షాబాద్: కాళ్లనొప్పులు భరించలేక పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన షాబాద్ పోలీస్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. సీఐ యాదయ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అంతారం గ్రామానికి చెందిన బుకాలి చిన్నమల్లయ్య(63) గత కొంతకాలంగా కాళ్లనొప్పులతో బాధపడుతున్నాడు. గురువారం ఉదయం షాద్‌నగర్ ఆస్పత్రికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. మధ్యాహ్నం చిన్న మల్లయ్య పురుగుల మందు తాగి గ్రామ సమీపంలోని సొంత పొలం వద్ద పడి ఉన్నాడని గ్రామస్తులు భార్యకు తెలిపారు. కుటుంబ సభ్యులు వెళ్లి చూసే సరికి చిన్నమల్లయ్య అప్పటికే మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమ అరెస్టుపై ఆందోళన


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: అక్రమ అరెస్టుపై ఆందోళన కాంగ్రెస్ నాయకులు బుధవారం ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. తుర్కయంజాల్‌లో మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేయాల్సిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన ఘటనలో కౌన్సిలర్ మంగమ్మ, కాంగ్రెస్ నాయకుడు శివకుమార్‌లను ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు గురువారం తరలించారు. శిలాఫలకంపై కౌన్సిలర్ మంగమ్మ పేరు లేకపోవడంతో ఈ వివాదం చోటుచేసుకుంది. కాంగ్రెస్ నేతలు పలువురు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చైర్ పర్సన్ అను రాధ, కాంగ్రెస్ నాయకులు ఇసీ శేఖర్‌గౌడ్, మర్రి నిరంజన్‌రెడ్డి పలువురు నేతలు పోలీసుల తీరుపై మండిపడ్డారు. అక్రమంగా అరెస్టు చేయడం బాధా కరమన్నారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు వస్తుండటంతో పోలీస్‌స్టేషన్ గేట్లను మూసివేశారు. అనంతరం మంగమ్మ, శివకుమార్‌లను స్థానిక కోర్టుకు తరలించారు.

ప్రోటోకాల్ అంశంపై ప్రశ్నిస్తే కేసులా?

మంత్రులు హరీశ్‌రావు, సబితారెడ్డిలు తుర్కయంజాల్‌లో పాల్గొనే కార్యక్రమ ప్రోటోకాల్ అంశంపై ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శిలాఫలాకం ధ్వంసం కేసులో అరెస్టైన కౌన్సిలర్ మంగమ్మ, కాంగ్రెస్ నాయకుడు కొత్తకుర్మ శివకుమార్‌లను గురువారం సాయంత్రం న్యాయస్థానం వద్ద ఈ వివాదానికి సంబంధించిన విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం మల్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ కౌన్సిలర్లపై పోలీసులు అనుసరించిన తీరును తీవ్రంగా ఖండించారు. చట్టాలకు సంబంధించిన నియమ నిబంధనలను ఆదిభట్ల సీఐ, ఎస్‌ఐలు అతిక్రమిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, కాంగ్రెస్ నాయకులు ఇసి శేఖర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం


సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

పీసీసీ ప్రధాన కార్యదర్శి శంకర్

కొందుర్గు: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో పార్టీని పటిష్టం చేసేందుకు కార్యకర్తలే కీలక పాత్ర పోషించాలన్నారు. పార్టీ అభ్యున్నతికి పనిచేసిన కార్యకర్తలను పార్టీ తప్పకుండా గుర్తిస్తుందన్నారు. గ్రామాల్లో నాడు ఇందిరమ్మ ఇచ్చిన భూములను నేడు కేసీఆర్ లాక్కుంటున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదల కష్టాలు తీరుతాయని గ్రామాల్లో వివరించాలన్నారు. అనంతరం కొందుర్గు గ్రామ కమిటీతో పాటు, అనుబంద కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాయకులు పురుషోత్తంరెడ్డి, మల్లేష్ గౌడ్, నరేందర్, మల్లేష్, అమృతయ్య, మహేందర్, గోవర్ధన్ గౌడ్, రవి, మల్లయ్య, ముత్యాల్, మిరాజ్, శ్రీనివాసు, నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను దించడానికి ప్రజలు సిద్ధం

షాద్‌నగర్‌రూరల్: రాబోయే ఎన్నికల్లో దగాకోరు బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలను గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో బీఎల్‌ఏల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాల పాలనలో ఓటరు జాబితా తప్పుల తడకగా మారిందని ఆరోపించారు. ఓటరు నమోదులో బీఎల్‌ఓలు అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు ఉండకూడదనే ఆలోచనతో అన్ని పార్టీల నుంచి బీఎల్‌ఏలను నియమించామన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు పన్నుతుందని అన్నారు. పేదల కష్టాలు పట్టించుకొని ఈ ప్రభుత్వాలకు ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు మహ్మద్ అలీఖాన్‌బాబర్, బాల్‌రాజ్‌గౌడ్, చల్లాశ్రీకాంత్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, సుదర్శన్, శ్రీనునాయక్, ఖదీర్, గంగనమోనిసత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎంపీపీ కమ్లీమోత్యానాయక్
- అభివృద్ధి పనులకు భూమిపూజ

కద్దాల్: మారుమూల గ్రామాలతో పాటు, పల్లెలు, తండాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అన్నారు. గురువారం ఎక్వాయిపల్లి గ్రామ పంచాయతీలో మండల పరిషత్ నిధులు రూ.7లక్షలతో నిర్మించనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ సాయిలు, ఎంపీటీసీ ఉమావతి, రైతు బంధు మండల అధ్యక్షుడు వీరయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్ పాల్గొన్నారు.